# పెద్దనోట్ల రద్దు

## లక్ష్యాలు – సాధ్యాసాధ్యాలు – సాధక బాధకాలు

తుమ్మల కిషోర్

ఎమెస్కో

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | ఉపోద్ఘాతం | 11 |
| 2. | ఆర్థికవ్యవస్థపై స్వల్ప, దీర్ఘకాలిక ప్రభావం | 17 |
| 3. | నోట్ల కోసం పాట్లు – బడుగుజీవి బజారున పడ్డాడు! | 26 |
| 4. | అవినీతి, పన్ను ఎగవేతలకు 'చెక్' పెట్టాలి | 32 |
| 5. | లెక్కతప్పింది | 46 |
| 6. | క్షణక్షణం – ఉత్కంఠ భరితం (8 నవంబర్ – 30 డిసెంబర్ 2016) | 51 |
| 7. | నగదు రహితం కాదు – తక్కువ నగదు దిశగా... | 58 |
| 8. | డిజిటల్ విప్లవానికి కొత్త ఊపు | 63 |
| 9. | పెద్దనోట్ల రద్దు – సఫలమా? విఫలమా? | 79 |
| 10. | ఆ 52 రోజులు అందరికీ పరీక్షా సమయమే | 84 |
| 11. | ఎవరేమన్నారు? | 88 |
| 12. | కొత్త ఒరవడికి శ్రీకారం | 92 |

# 1

# ఉపోద్ఘాతం

నవంబరు 8, 2016 దేశ ఆర్థిక సంస్కరణల పర్వంలో మరో కీలక ఘట్టానికి తెరతీసిన వేళ. దేశ ఆర్థికవ్యవస్థను దశాబ్దాలుగా చీడ పురుగులా తొలిచివేస్తూ దేశంలో సమాంతర ఆర్థికవ్యవస్థకు విషబీజాలు వేసిన నల్లధనాన్ని నిర్మూలించే దృఢసంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పెద్దనోట్ల (రూ.1000, 500) రద్దు ప్రకటించి నల్లధనంపై యుద్ధభేరి మోగించారు. పెద్దనోట్లు నవంబరు 8 అర్ధరాత్రి నుంచి చెల్లవన్న ప్రధాని ప్రకటనతో దేశప్రజానీకం ఒక్కసారిగా అవాక్కయింది. నల్లకుబేరుల గుండెల్లో దడపుట్టింది.పెద్దనోట్ల రద్దు దేశవ్యాప్తంగా కనీ వినీ ఎరుగని రీతిలో పెను సంచలనాన్ని సృష్టించింది. ఒక వైపు ఈపిడుగు పాటు ప్రకటనతో నల్లకుబేరులు కొన్ని దశాబ్దాలుగా పోగుచేసుకొన్న నల్లధనం కళ్ళముందే చెల్లుబాటుకాని చిత్తుకాగితంలా మారిపోతుంటే దిక్కుతోచని పరిస్థితిలో పడ్డారు. మరోవైపు సామాన్య ప్రజానీకం సైతం నోట్లరద్దుపై తీవ్ర ఆందోళనకు గురయ్యింది. చేతిలో చిల్లి గవ్వలేక కొందరు, ఉన్న కొద్దిపాటి మొత్తాలను మార్చుకోలేక మరికొందరు ఈ హఠాత్పరిణామానికి ఉలిక్కిపడ్డారు. నవంబరు 9న దేశవ్యాప్తంగా బ్యాంకులు, 9, 10 తేదీలలో ఏటీఎంలు పనిచేయవన్న రిజర్వుబ్యాంకు ప్రకటనతో సామాన్య ప్రజానీకం మరింత ఆందోళనకు గురైంది. నల్లధన ప్రవాహాన్ని అడ్డుకోవడంతో పాటు ఇప్పటిదాకా ఎల్లలు దాటి అప్రతిహతంగా కొన సాగుతున్న నకిలీనోట్ల చెలామణి, హవాలా కార్యకలాపాలు, పెచ్చరిల్లుతున్న ఉగ్రవాద కార్యకలాపాలు, మాదకద్రవ్యాల అక్రమరవాణా, అడ్డదారుల్లో మారణాయుధాల సరఫరాలతో పాటు పలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు చెక్ పెట్టే దిశలో ప్రధాని తీసుకున్న ఈ సాహసోపేత నిర్ణయం దేశంలో ప్రకంపనలు పుట్టించింది. పెను సవాళ్ళను ఎదుర్కోవలసిన పరిస్థితి ఏర్పడింది. దేశంలో పెద్దనోట్లరద్దు గతంలోనూ జరిగినప్పటికీ అప్పట్లో